క్లుప్తంగా

క్రీడా పరికరాల పంపిణీ



ఉపాధ్యాయులకు క్రీడా సామగ్రి అందిస్తున్న ఎంఈఓ వెంకటరమణ, తదితరులు

దెంకాడ: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడాసామగ్రిని ఎంఈఓలు కె. వెంకటరమణ, సీహెచ్ రాధాకృష్ణ ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. శారీరక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పీలు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



విపత్తుల నివారణపై అవగాహన కల్పిస్తున్న గౌరి

విజయనగరం ఫోర్ట్: విపత్తుల సంభవించినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ గౌరి అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ విపత్తుల నివారణ దినం సందర్భంగా విద్యార్థులకు ప్రకృతి వైపరిత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వరదలు , తుఫాన్లు, వచ్చినప్పుడు ఇంట్లో ఉన్న వస్తువులను ఉపయోగించుకుని ఏ విధంగా రక్షించుకోవాలో ప్రయోగపూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వనరులను కలుషితం చేయరాదు..



విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న పాఠశాల చైర్మన్, తదితరులు

విజయనగరం అర్బన్: తాగునీటి వనరులైన చెరువులు, నదులను కలుషిత చేయరాదని ఫోర్ట్ సిటీ పాఠశాల చైర్మన్ కేవీపీ రాజు (శివ) అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని చెత్త,చెదారాలను ఏరివేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ శివ మాట్లాడుతూ, కాలుష్యం వల్ల రోగాలు పెరిగిపోతున్నాయన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పాఠశా వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయి నాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన



యోగాపై అవగాహన కల్పిస్తున్న గురువు శివరావు

విజయనగరం టౌన్: నేటి తరం విద్యార్థులకు యోగాపై అవగాహన తప్పనిసరని ప్రముఖ యోగా గురువు ఆరి సుందరశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనం మేడపై ఎంఆర్ కళాశాల విద్యార్థులకు యోగాపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉదారత

విజయనగరం క్రైమ్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం మండుటెండలో కాలికి చెప్పుల్లేకుండా నడుస్తున్న వృద్ధురాలి ఇబ్బందిని అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ గమనించి చలించిపోయాడు. వెంటనే ఆమెకు సమీపంలో ఉన్న చెప్పుల షాపులో చెప్పులు కొని స్వయంగా తొడిగాడు. అలాగే జ్యూస్ తాగించడంతో వృద్ధురాలు సేదదీరింది. ఈ సంఘటన చూసిన స్థానికులు కానిస్టేబుల్ ఉదారతను అభినందించారు.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

గజపతినగరం: విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు ప్రణాళికతో కృషిచేయాలని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఆర్.సుహాసిని అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, పొదుపు ఆవశ్యకత, బ్యాంక్ ఖతా నిర్వహణ, నగదు నిల్వపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పీఓలు సుగుణకుమారి, చల్లా శ్రీనివాసరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మాధవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' దేశానికే ఆదర్శం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం: వైద్య శిబిరంలో ముందుల సరఫరాపై ఆరా తీస్తున్న కోలగట్ల



విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఏపీ శాసనసభా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరం లాంటిదన్నారు. నగరంలోని 26, 27, 29, 31, 32, 35 సచివాలయాల పరిధిలోని ప్రజల కోసం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై కోలగట్ల ఆరా తీశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య విభాగాన్ని, ఎముకల విభాగాన్ని, సాధారణ వైద్య సేవలను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేస్తున్నారన్నారు. నగరంలో ఇప్పటి వరకు ఆరు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రాథమిక పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులతో పాటు ఉపకారణాలను కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు ఈశ్వర్ కౌశిక్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జరిగిన ఐదు వైద్య శిబిరాల ద్వారా 3,900 మంది ప్రజలు వైద్య సేవలు పొందారన్నారు. 90 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఓ వైపు సంక్షేమాన్ని.. మరోవైపు ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు, కార్పొరేటర్ దుప్పాడ సునీత, వైఎస్సార్‌సీపీ నాయకులు కోలగట్ల కృష్ణారెడ్డి దుప్పాడ పైడి, ఎస్. అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం..

భోగాపురం: రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుడివాడ గ్రామ సచివాయం వద్ద నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోనూ నిర్వహించే ఈ వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. గుడివాడ శిబిరంలో 450 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఏడుగురిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, దాసరి చంద్రశేఖర్, లక్ష్మి, చిల్ల దుర్గావెంకటలక్ష్మి, పడాల భాను, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బైరెడ్డి ప్రభాకర రెడ్డి, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు, పంచాయతీరాజ్ డీఈ బంగారునాయుడు, సీడీపీఓ ఎస్తేరురాణి, వైద్యులు టి. తిరుపతిస్వామి, సహన సంతోషి, మౌనిక, సత్యవతి, మనోజ్, సెక్రటరీ సీహెచ్ అచ్యుతరావు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యం..

పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతోందని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని కుమిలి-2 సచివాలయంలో పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 536 మంది పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్యాణి మాట్లాడుతూ, మారుమూల గ్రామాలలో నివసించే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనేది సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీ.నివాసరావు, వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, ప్రజాప్రతినిధులు గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, గాబు సూరప్పన్నరెడ్డి, పాపారావు, తహసీల్దార్ ఇ. భాస్కరరావు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, వైద్యాధికారి భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.



భోగాపురం: గుడివాడలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అప్పలనాయుడు

అందరికీ ఉచిత వైద్యం...

విజయనగరం రూరల్: ప్రతి ఇంటికీ ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సారికలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించగా సచివాలయం పరిధిలోని సారిక, గుండాలపేట ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. సారిక ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేశారన్నారు. పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. తాజాగా ప్రజలకు ఇళ్ల వద్దే వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉంటే వైద్యశిబిరాన్ని డీఎంహెచఓ భాస్కరరావు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.తిరుపతినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, సారిక, గుండాలపేట గ్రామ సర్పంచ్‌లు ఈశ్వరరావు, కంది రమాదేవి, వైద్యులు ఎం.జగదీష్, శ్రావణి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జి.సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి...

దెంకాడ: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు అన్నారు. మండలంలోని అక్కివరం గ్రామంలో జగనన్న ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలపై ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, సర్పంచ్ కంది కిరణ్‌కుమార్, పోలిపల్లి సొసైటీ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, డాక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగానికి ప్రాధాన్యం

నెల్లిమర్ల రూరల్: వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలనే సంకల్పంతో ఆరోగ్య సురక్ష అనే బృహత్తరమైన కార్యక్రమానికి సీఎం జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ చైర్మెన్ కారుకొండ కృష్ణ, సర్పంచ్ పతివాడ అప్పన్న, తహసీల్దార్ ధర్మరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: కుమిలిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు



విజయనగరం రూరల్: వైద్య సేవలపై మహిళను ఆరా తీస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు



విజయనగరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలు



దెంకాడ: అక్కివరంలో నేత్ర వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు



నెల్లిమర్ల రూరల్: కొండగుంపాంలో జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

దసరా ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పాలక మండలి సభ్యులు

విజయనగరం: నగరంలోని బొండాడవీధిలో వేంచేసి ఉన్న మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి 24 వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పాలక మండలి అధ్యక్షుడు సోమరాజ్ తెలిపారు. ఈ మేరకు ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు ఓంకార ఆచార్య సిద్ధాంతి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 15వ తేదీ ఆదివారం కామాక్షి అమ్మవారి చెంత కలశ ఏర్పాటు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమార్చనలు, విశిష్ట పూజలు, 108 మంది సువాసినిలచే శ్రీ చక్ర కుంకుమార్చనలు చేపడతామన్నారు. అక్టోబర్ 20న మహిళా మండలి సభ్యులచే అమ్మవారికి సారె సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గంగాధరాచారి, కాకినాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి...

విజయనగరం ఫూల్‌బాగ్: ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అమర్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి, విద్యుత్ చార్జీలపై చర్చించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, ఎస్. రంగరాజు, రెడ్డి శంకరరావు, బెహరా శంకరరావు, గిరి ప్రసాద్, బుగత అశోక్, కె. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు



ఆహ్వాన ప్రతులను ఆవిష్కరిస్తున్న ధర్మకర్తలు

విజయనగరం రూరల్: ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రంలో ఈ నెల 15 నుంచి 24 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 15న సుదర్శన హోమం, 18న వైనతేయ ఇష్టి, 20న సామూహిక అక్షరాభ్యాసాలు, 23న వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు, తులసీ దళాలతో విష్ణు సహస్రనామార్చన, 24న ఆయుధపూజ, ఉంజల్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఈ నెల 15న ఆదిలక్ష్మికి, 16న ధాన్యలక్ష్మికి, 17న ధైర్యలక్ష్మికి, 18న సంతానలక్ష్మికి, 19న గజలక్ష్మికి, 20న విద్యాలక్ష్మికి, 21న విజయలక్ష్మికి, 22న ధనలక్ష్మికి పంచామృతాభిషేకాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు



మయూరి జంక్షన్‌వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు

విజయనగరం: నగరంలోని వివిధ ప్రాంతాలలో కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు శుక్రవారం సుడిగాలి పర్యటనలు చేశారు. పారిశుధ్యానికి విఘాతం కలిగించిన వారికి అపరాధ రుసుం విధించారు. ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న చిరు వ్యాపారులను క్రమబద్ధీకరించారు. అలాగే పెద్ద చెరువు వెంబడి గల ట్యాంక్‌బండ్ రోడ్డు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను గమనించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వాటర్ ట్యాంక్ వద్ద, మయూరి జంక్షన్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా రింగ్ రోడ్డు ప్రాంతంలో చెత్తను రోడ్లపై వేస్తున్న దుకాణదారుడుకు అవగాహన కల్పించి, వారితోనే చెత్త తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం కమీషనర్ శ్రీరాములనాయుడు మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విచ్చలవిడిగా చెత్త వేయడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయని, అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చిరువ్యాపారులు క్రమ పద్ధతిలో ఉండాలని సూచించారు. అందరి సహకారంతో నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకరరావు, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికే 'ఆర్‌బీకేలు'

- ఎంపీ బెల్లాన , ఎమ్మెల్యే బడ్డుకొండ



రైతుభరోసా భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అప్పలనాయుడు

భోగాపురం: రాష్ట్రాభివృద్ధికి సచివాలయ వ్యవస్థతో పాటు రైతుల అభ్యున్నతికి ఆర్‌బీకేలు ఏర్పాటు చేసినట్లు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుడివాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా భవనాలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకువచ్చి పేదల ఇళ్ల వద్దే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా ఉందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడి దోపిడీలకు పాల్పడితే.. నేడు జగనన్న కొన్ని లక్షల కోట్ల రూపాయలను ప్రజలందరికీ పథకాల రూపంలో అందజేస్తున్నారన్నారు. అనంతరం జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.1.40 కోట్లతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి చంద్రశేఖర్, లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చిల్ల దుర్గావెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, పడాల భాను, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, కొల్లు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరిపై పైడితల్లి ఆశీస్సులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. జరజాపుపేటలో గుర్తించిన సిరిమాను చెట్టును శుక్రవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి సిరిమానును విజయనగరం తరలించాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా తనకు తెలియజేయాలని కోరారు. నెల్లిమర్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు అవనాపు విక్రమ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబ అమ్మవారిని దర్శించుకున్నారు.



సిరిమాను చెట్టును దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

రాష్ట్రంలో పారదర్శక పాలన

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- కొండవెలగాడ నూతన ప్రభుత్వ భవనాలు ప్రారంభం



విలేజ్ క్లినిక్ భవనం శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో పారదర్శక పాలన సాగుతోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో రూ.21.8 లక్షలతో రైతుభరోసా, రూ.17.5 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్ నూతన భవనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఉన్న ఊరిలోనే ప్రభుత్వ సేవలు అందించాలనే ఏకైన లక్ష్యంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఏ పని జరగాలన్నా జిల్లా, మండల కేంద్రాలకు పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడా లేదని చెప్పారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడ గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ చైర్మెన్ కారుకొండ కృష్ణ, సర్పంచ్ పతివాడ అప్పన్న, తహసీల్దార్ ధర్మరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.